# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 78 | వరంగల్ | గురువారం, 04 డిసెంబర్ 2025 | పేజీలు : 03




# పీఎంతో సీఎం..

## ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, ఢిల్లీ :** అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్కు రావాలంటూ ప్రధాని మోడీని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047, ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్కు రావాలంటూ ప్రధాని మోడీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు. తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు.



# సర్పంచ్ పదవికి తల్లి, కూతుర్ల పోటీ

## ఇద్దరికీ ప్రధాన పార్టీల మద్దతు

**పాలకుర్తి వాణి, జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకుంటున్నాయి.తిమ్మయ్య పల్లెలో సర్పంచ్ పదవికి తల్లీ,కూతురు ఎదురెదురుగా బరిలో దిగడంతో పోరు రసవత్తరంగా మారింది. బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో తల్లి గంగవ్వ, ఆమె కూతురు సుమలత ఇద్దరూ పోటీకి సై అన్నారు.ఎన్నికల్లో బంధుత్వాన్నీ కూడా పట్టించుకోవడం లేదు. వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. పంచాయితీ ఎన్నికల్లో అన్నాతమ్ముళ్లు, బావామరుదులు.వేరు వేరు పార్టీల మద్దతులో తలపడటం ఇప్పటివరకు చూశాం.దీంతో పోరు రసవత్తరంగా మారింది.మరి తల్లి గెలుస్తుందా? కూతురు గెలుస్తుందా? అన్న చర్చ గ్రామస్థుల్లో నడుస్తోంది.



# కాంగ్రెస్‌కు మరింత బలం

- ఎమ్మెల్యే సమక్షంలో పలువురు చేరిక


3 లో


# ఆయన ఓటేస్తే పరాజయం తప్పదు!

- **30 ఏళ్లుగా కొనసాగుతున్న విచిత్ర విధానం**
- **ఆనోటా ఈనోటా బయటకు పాకిన వైఖరి**
- **బ్యాడ్ హ్యాండ్ తో ఓటు వేయించేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ఎవరి బలాలు, బలహీనతలపై ఆయా అభ్యర్థులకు అపార నమ్మకం. తుది వరకు పోరాడి విన్ సాధించాలని పోటీల్లో ఉంటారు. ఇదంతా సర్వసాధారణమైన విషయం. కానీ ఓ వ్యక్తి ఓటేస్తే ఆ పార్టీ కచ్చితంగా ఓడిపోతుంది. ఒకటి కాదు.. రెండు కాదు. ఏకంగా గత 30 ఏళ్లుగా ఆయన ఓటు వేసే ప్రతిసారి ఆయా అభ్యర్థి కచ్చితంగా ఓటమిపాలవుతున్నారు. ఇది యాదృచ్ఛికమో.. సహజమో తెలియదు గానీ ఇది మాత్రం పక్కా నిజమని కుటుంబ సభ్యులకు కూడా చెబుతుండడం విస్మయానికి గురి చేస్తుంది. దీంతో ఆ బ్యాడ్ హ్యాండ్ తో ఓటు వేయించేందుకు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు విరివిగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. మధ్యవర్తులను సైతం పెట్టి మాట్లాడుతున్నారు. ఈ విషయంపై అసలు విషయాలు ఆరా తీయగా కొంతమేర నిజం ఉందనే నిర్ధారణ అవుతుంది. దీంతో ప్రస్తుతం ఆయా బ్యాడ్ లక్ హ్యాండ్ కు క్రమేణ డిమాండ్ పెరుగుతుంది. ఏది ఏమవుతుందో ఈసారి ఎన్నికల్లో ఆయన ఓటు వేస్తే గాని తెలియదు మరి..!



# అర్చక ఉద్యోగాల సమస్యల పరిష్కారిస్తాం..

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్ లో సరస్వత పరిషత్‌లో జరిగిన మలిదశ గ్రాంట్ ఇన్ ఎయిడ్ సాధన సమితి రాష్ట్ర స్థాయి సమావేశం లో అర్చక-ఉద్యోగుల సమస్యల ను పరిష్కారం కోసం చర్చించారు. జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ, పరశరం రవీంద్ర చారి, కాండూరి కృష్ణమాచారి, ఆనంద్ శర్మ, అగ్నిహోత్రం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.సమావేశానికి ముందుగా సాధన సమితి నాయకులు, పది ఉమ్మడి జిల్లాల అధ్యక్ష,కార్య దర్శులతో కలిసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌గౌడ్ ను కలిసి జీవో 577 పూర్తి అమలు, సర్క్యులర్ 121 సవరణ, మిగిలిన అర్హులందరికీ గ్రాంట్ ఇన్ ఎయిడ్ వేతనాల చెల్లింపు గురించి వినతిపత్రం సమర్పించారు.దీనిపై మహేష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.సదస్సులో సర్క్యులర్ 121 తక్షణ సవరణ, జీవో 577 ప్రకారం అందరికీ వేతనాలు విడుదల, అర్చక ఉద్యోగులందరూ సంఘటితంగా పోరాటం కొనసాగించడం వంటి తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా వేలాది అర్చక-ఉద్యోగులు ఎదురుచూస్తున్న ఈ సమస్య పరిష్కారానికి ఈ సమావేశం మార్గదర్శకంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీవో అధ్యక్షులు శ్రీనివాస్, పిసిసి కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ ప్రధాన పిసిసి కోఆర్డినేటర్ అరుణ్ కుమార్, పీసీవీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ హాజరయ్యారు.

# పగలే దొంగల బీభత్సం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** దొంగతనాలతో పాలకుర్తి మండలం లో ప్రజలు భయాందోళన చేస్తున్నారు. ఇటీవల కాలంలోనే పాలకుర్తిలో ఉదయం పూటనే తాళం వేసిన ఇంట్లోనే దొంగలు దొంగతనం పాల్పడి బంగారం వెండి వస్తువులు దూసుకెళ్లిన విషయం తెలిసిందే.పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలోని మెయిన్ రోడ్ లో గల దర్గాని.సురేష్ ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. మధ్యాహ్నం ఇంట్లో ఎవరులేని సమయంలో బీరువా పగులగొట్టి 3 తులాల బంగారం,20 తులాల వెండి పట్టగొలుసులు, 50 వేల నగదు దూసుకెళ్లారని తెలిపారు.





# అభివృద్ధి పనుల పరిశీలన

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న బతుకమ్మ కుంట, మినీ స్టేడియం అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ పరిశీలించారు. అభివృద్ధి నివేదికలు, పనుల పురోగతి, నాణ్యత, డిజైన్ అమలు, భద్రతా చర్యలతో పాటు పూర్తి చేయాల్సిన మిగిలిన పనులపై ఆయన సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగకరంగా, మెరుగైన సదుపాయాలతో ఈ రెండు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# డీలర్ల కమిషన్ చెల్లించాలి

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : కేంద్ర కమీషన్, రాష్ట్ర కమీషన్ అని వేరుగా కాకుండా ఒకే కమీషన్‌గా నేరుగా డీలర్లకు చెల్లించాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీలుకాని పక్షం లో కేంద్ర కమీషన్‌ను ట్రెజరీల ద్వారా కాకుండా రాష్ట్ర కమీషన్‌ల మాదిరిగా కమీషనరేట్ ద్వారా నేరుగా చెల్లించాలని అన్నారు. రేషన్ షాపుల్లో పది నెలల నుండి దొడ్డు బియ్యం నిల్వ ఉండడం వలన పురుగులు పట్టి, ఆ పురుగులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్న సన్న బియ్యానికి కూడా సోకి నాణ్యత కోల్పోతున్నందున వెంటనే వాపసు తీసుకెళ్లాలని అన్నారు. హైదరాబాదులో సివిల్ సప్లయ్ కమీషనర్ కు మెమోరాండం అందజేశామని అన్నారు.జాయింట్ కమీషనర్ రాథోడ్ మాట్లాడుతూ 5 నెలల కేంద్ర కమీషన్ కు సంబంధించి జిల్లా ట్రెసరరీల నుండి టోకెన్ లభించిన వెంటనే డబ్బులు విడుదల చేస్తామని తెలిపారు.



కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. సాధిక్ పాష తదితరులు పాల్గొన్నారు.




# డీసీపీ ఆకస్మిక సందర్శన

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండలంలో మూడో విడత లో నిర్వహించే గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను డిసిపి ఆకస్మికంగా సందర్శించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి సూచనలు సలహాలు భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం తగదని సిబ్బందికి సూచించారు. వర్ధన్నపేట ఏసిపి నరసయ్య, పాలకుర్తి సి ఐ జానకిరామ్ రెడ్డి, ఎస్.ఐలు పవన్ కుమార్, లింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఎస్సై సంజయ్ సావంత్ మృతి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** పీఎస్ బ్యారక్‌లో పడుకొని నిద్రలోనే గుండెపోటుకు గురైన ఎల్బీనగర్ ఎస్ఐ సంజయ్ సావంత్ మృతి చెందారు. ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని సిబ్బంది గమనించి కామినేని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. 1989 బ్యాచ్ కానిస్టేబుల్ నుండి 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏఎస్ఐగా, 2023లో ఎస్ఐగా పదోన్నతి పొందారు సంజయ్ సావంత్. ఆయన మృతి పై సహచర పోలీసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# పాలకుర్తి సర్పంచి బరిలో యువ నాయకురాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి గ్రామపంచాయితీ బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా కడుదుల మానస నిరంజన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. జాతీయ పార్టీ నుంచి మరో బలమైన అభ్యర్థి పోటీలో ఉండడంతో అధికార విపక్ష అభ్యర్థులకు పోటీ లో సవాల్‌గా మారే అవకాశం ఉంది. బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి, బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, దొంగరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల అధ్యక్షుడు మారం రవికుమార్, జిల్లా నాయకులు పబ్బ సంతోష్, పెనుగొండ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర తహసీల్దార్‌గా వినోద్‌కుమార్



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మండలం నూతన తహసీల్దార్ గా బలభద్ర వినోద్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడడంతో ప్రభుత్వం నూతన తహసిల్దార్ నియమించింది. ఆర్ ఐ భూక్యా లస్కర్, కార్యాలయ ఉద్యోగులు స్వరూప, అయ్యప్ప రెడ్డి, రోహిత్, మధు, జిపిఓలు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు. మెరుగైన సేవలను అందేలా తన వంతు సహకారం అందిస్తానని వినోద్ కుమార్ తెలిపారు.

పాలకుర్తి వాణి

3

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 04 డిసెంబర్ 2025



# బలం పెరుగుతున్న కాంగ్రెస్

- కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతలు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం సీత్య తండాలో 25 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలలో చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సీత్య తండా నుంచి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు.సీత్య తండాలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చెప్పారు.





# వికలాంగుల వారోత్సవాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తదనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అంగవైకల్యంతో పుట్టడం పిల్లల తప్పు కాదని అలాంటి పిల్లలను సమాజంలో చిన్న చూపు చూడటం మంచిది కాదని తెలిపారు. అంగవైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని అన్నారు. దాదాపు 200మంది మానసిక వికలాంగ పిల్లలకు మల్లికాంబ మనోవికాస కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మల్లికాంబ మనోవికాస కేంద్రానికి నావంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. పిల్లల ఆరోగ్యం పట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ వారితో మాట్లాడి ఇక్కడికే వచ్చి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసే విధంగా చూస్తానని తెలిపారు. ఈ సంక్రాతి పండుగకు మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని పిల్లలందరికి కొత్త యూనిఫామ్స్ అందిస్తానని, సంక్రాతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి పిల్లలతోనే జరుపుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనివికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల, జాయింట్ సెక్రెటరీ ప్రొఫెసర్ పద్మ, ఈసి మెంబర్ బండ సదానందం, కళ్యాణ్, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజీనామా చేసిన మాజీ సర్పంచ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ రాపర్తి కొమురయ్య ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.



# జనసేన సర్పంచ్ అభ్యర్థిగా మేడిద శోభ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనసేన సర్పంచ్ అభ్యర్థిగా మేడిద శోభ ను పార్టీ ప్రకటించారు. పాలకుర్తి మండలం బమ్మెర గ్రామపంచాయితీ లో జనసేన పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా మేడిద శోభ రాజు నామినేషన్ దాఖలు చేశారు.ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ జనసేన నాయకులు మేడీద ప్రశాంత్ , అశోక్ , సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నేతల చేరికతో మరింత బలం

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి కీలకంగా ఉన్న నాయకులు పెద్ద ఎత్తున పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం స్థానిక రాజకీయాల్లో సంచలనంగా మారింది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింత సోమయ్య, అలాగే చింత బిక్షమయ్య, చింత సాయి సహా పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకుని అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి కొత్తగా చేరిన నాయకులను ఆహ్వానిస్తూ, కామారెడ్డిగూడెం నుంచి ఈ కీలక నాయకుల చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన మార్గం అనే నమ్మకంతో ప్రజలు మా వైపు వస్తున్నారు అని పేర్కొన్నారు.



# నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితాలను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341